
స రస్వతమ్మ చాలా హుషారుగా వుంది. ప్రతి బస్సు ఎదురు చూస్తోంది. "రేయ్ లింగన్న ఈ బస్‌కేమన్నా వస్తారేమో బస్టాండుకు పోయిరా పో" యిలా చెప్పడం యిది పదోసారి. ఇంటికి బస్టాండుకు తిరగటంలోనే అలసిపోయినట్టున్నాడు లింగడు.

రాముడు, లింగడు యిద్దరూ కారులోని లగేజి తెచ్చి పెట్టారు. కుమార్తె వచ్చిన సంబరంలో రాత్రి పదకొండు గంటలయింది. పాలేర్లకు అన్నం పెట్టేప్పటికి.



ఒక్కగానొక్క కూతురు సంధ్య పెళ్ళయి అత్తగారింటికి వెళ్ళి మూడు నెలలు అవుతుంది. తెల్లవారే నోముల పండుగ. కుమార్తెను పిలుచుకొని సర్పంచ్ సుందర్రావు గారు ఆ రోజు రావాలి.

మూడు నెలల్లో మూడుమార్లు వెళ్ళి చూసి వచ్చినా కుమార్తె వెళ్ళి మూడు ఏళ్ళు గడచినట్లు ఫీలవుతుంది సరస్వతమ్మ.

# సంధ్య

డా॥ ఆర్య

రాత్రి తొమ్మిది గంటలయింది. కడపటి బస్ కూడా వచ్చేసింది. తెల్లవారితే పండుగ. ఈ రోజు రావాల్సింది. అయినా యింతవరకు రాలేదు. పగలంతా కష్టపడిన పాలేర్లకు అన్నం పెట్టలేదు. తాను తినలేదు. మనస్సంతా అలజడిగా అటుయిటు కాళ్ళు కాలిన పిల్లలా తిరగసాగింది సరస్వతమ్మ.

ఏదో బస్ వస్తున్న శబ్దం. "రేయ్ రాముడు ఏదో వస్తున్నట్టుంది వూరి బయటకు పోయి చూసిరా పో" అంది ఆతృతగా, ఆనందంగా సరస్వతమ్మ. "వస్తే యింటికే వస్తుందిగా కారు మళ్ళి నేనెందుకెళ్ళాలి" అని చెప్పలేక బయలుదేరాడు వినుగ్గా.

కారు వచ్చి యింటి ముందు ఆగింది. సుందర్రావుగారు, సంధ్య యిద్దరూ దిగారు. ఆనందం పట్టలేని సరస్వతమ్మ "ఏమ్మా బావున్నావా?" అంటు కుమార్తెను అక్కునజేర్చుకుంది. "ఏమండీ యింత టైమయితే నేనేంగాను. నా మనస్సెంత కంగారు పడిందో తెల్సా?" అంది చిఱు కోపంగా సరస్వతమ్మ.

"అల్లుడు మన మాదిరిగా ఫ్రీగా వుండే మనిషా. యస్సై ఉద్యోగమాయె. ఆయనగారు డ్యూటిపై క్యాంపు వెళ్ళి యీ రోజు మధ్యాహ్నం వచ్చాడు. యిక బస్సు కైతే రాలేమని కారు తీసుకొని వచ్చాము. యింత టైం అయింది" వివరించాడు కుర్చీలో కూర్చుంటు సుందర్రావు.

ఉదయం 8 గంటల సమయం. మేడపై కుర్చీలో కూర్చొని పేపరు చూస్తూ ఉంది సంధ్య. "రేయ్ ఈరూ. ఆయానిన ఎనుముకు వచ్చగడ్డి తీసుకురా" అన్న తండ్రి మాటలతో అటుగా చూసింది.

ఇరవై ఏళ్ల వయసు, లావు శరీరం, నల్లటి రంగు, రేగిన జుట్టు, జిడ్డు ముఖం ఉన్న ఈరిగాడు "సరే సామీ" అని ఎనుముల పేడ కుప్ప వేయసాగాడు. సంధ్య చూపులు వాడిని పరమ అసహ్యంగా చూస్తున్నాయి. వంగి పేడ కుప్పవేస్తున్న యీరిగాని ముక్కు నుండి వెండి తీగలాసాగింది చీమిడి. ఎడమ చేయితో తుడిచి ఆ చేయిని మాసిన నిక్కరకు తుడిచి మళ్ళీ పని ప్రారంభించాడు. చూడలేక పోయింది సంధ్య. లేచి ఉమ్మి లోనకేగింది.

"అమ్మా...అమ్మా... అంటు తల్లి దగ్గరకు వెళ్ళింది.

"ఏమ్మా..." అంది వంట గదిలో పని చేసుకుంటూ సరస్వతమ్మ.

"ఎవడు వాడు?" అంది కోపంగా సంధ్య. "ఎవరమ్మా" పనిలో ఉండే సరస్వతమ్మ.

"వాడే... ఆ పేడ కుప్పలు నూకే మురికి వెధవ" అంది కోపంగా సంధ్య.

"వాడా... వీరన్న అని మన ఊరి ఎట్టి రంగన్న కొడుకమ్మా... ఈ మధ్యే వాడిని ఎనుములు మేపడానికి ఉంచుకున్నాడు మీనాన్న.

"ఇంకెవ్వరూ దొరకనట్టు మంచివాడినే పెట్టుకున్నారు. మురికి వెధవ, చూస్తేనే అసహ్యం వేస్తుంది" అంది సంధ్య కోపంగా.

"అటువంటి పనికి ఇంకెటువంటి వారు దొరుకుతారు.. కాలం మారింది. మనిషి దొరకాలంటేనే కష్టం" అంది సరస్వతమ్మ.

"ఇంకో వంద అధికం అంటే వీడినాన్నలాంటి వాడు దొరికే వాడు. పోయి, పోయి మడ్డి వెధవను పెట్టుకున్నారు" అంటు వెళ్ళి బయట ఉమ్మి పైకి వెళ్ళింది.

మేడపై నుండి మళ్ళీ చూసింది. పేడతట్టనెత్తిన పెట్టుకున్నాడు. తట్ట నుండి చిక్కటి ద్రవం ముఖంపై కారుతూంది. చేయితో తుడుచుకుంటు వెల్తున్నాడు. చూడలేకపోయింది సంధ్య. మరో మారు ఉమ్మి లోనవెళ్ళింది.

పాలేర్లు లింగడు, రాముడు భోజనాలు ముగించుకొని ఇళ్లకు వెళ్లిపోయారు. రాత్రి తొమ్మిది అయింది. సుందర్రామయ్యగారు ఏదో వ్రాసుకుంటున్నారు. "ఏమండీ వీడు ఇంకా రాలేదు" అంది సరస్వతమ్మ.

"వస్తాడులే.... ఆ బర్రెగొడ్డు ఎక్కడుందో ఏమో వెదుకుతూ వెళ్ళాడు... ఇంకా రాలేదు" వ్రాసుకుంటూనే అన్నాడు సుందర్రావు.

"ఇక భోంచేస్తారా" అంది సరస్వతమ్మ. "ఆఁ. అమ్మాయి భోంచేసిందా?" పుస్తకాలు ప్రక్కన పెడుతూ అన్నాడు సుందర్రావు.

"ఆఁ... అయింది ఇక మీరే" అంది వంట గదిలోకి వెల్తు సరస్వతమ్మ.

సుందర్రావు.. సరస్వతమ్మ ఇద్దరూ భోజనాలకు కూర్చున్నారు. అప్పుడు వచ్చాడు ఈరన్న

"అమ్మా సంధ్యా.. వాడొచ్చాడే మో అన్నం పెట్టు" అంది భోంచేస్తు సరస్వతమ్మ.

సంధ్య ఈరన్న వైపు చూసి ఒళ్లి జలదరించుకుంది. వాడి రూపం అంటేనే పరమద్వేషం. అయినా తండ్రి ముందు ఏం చెప్ప లేక వెళ్ళింది.

రెండు ముద్దలతో వచ్చింది సంధ్య. వెడల్పాటి సందు తట్ట ఓ చెంబు ముందుంచుకొని కూర్చున్నాడు ఈరన్న. ఈరన్న కాళ్లకు చేతులకు బురద మట్టి తెల్లగా సంధ్యను చూసి నవ్వుతున్నట్లున్నాయి. ముఖం చిట్లించుకొని దూరం నుండి వంగి పైనుండి జారవిడిచింది ముద్దలు. టప్.. టప్ న పడ్డాయి ముద్దలు. చెంబులోని నీరు పైనుండి చెంబులోకి పోసింది. పలుచని కూర పై నుండి సందు తట్టలోనికి పోసింది. చుట్టు బురదలా ఎగిరింది కూర. యీరన్న బనియను, కాళ్లు కూడా కూర మరకల మయం. తన కాళ్లు చూసుకుంది సంధ్య. పాదాలపైన చీర కుంచెళ్ళకు అయిన కూర మరకలు సంధ్యను చూసి వికటావు హాసం చేస్తున్నట్టుంది. ముఖానికి ఎగిరిన కూరను తుడుచుకొని తినడానికి ప్రారంభించాడు యీరన్న.

అతికోపంగా యీరన్న వైపు చూసి వెళ్ళింది సంధ్య.

సంధ్య వచ్చి అప్పుడే నెలరోజులయింది. ఆ రోజు మహదానందంగా ఉంది. భర్త మురళీధర్ ఆ రోజు వస్తాడని ఇల్లంతా అందంగా అమర్చారు.

తలస్నానం చేసి, మేలయిన చీరకట్టి, ఆభరణాలు ధరించి సిగలో మల్లె పూలుపెట్టికొని కుందనపు బొమ్మలా ఉన్న సంధ్య చూపులు మేడపై నుండి రోడ్డు పైనే ఉన్నాయి. భర్త రాకకోసం వేచి చూస్తుంది.

సాయంకాలం అయింది. రాలేదు. కడపటి బస్సు కోసం వస్తాడని వేచి ఉన్నారంత.

వెన్నెల నిర్మలంగా, ప్రకాశవంతంగా వెలుగుతుంది. రాత్రి తొమ్మిది గంటలయింది. అందరూ భోజనాలు పూర్తి చేశారు. పాలేర్లు అందరూ వెళ్ళి పోయారు.

వరండాలో సంచి పట్టలపై గురకమత్తు నిద్ర పోతున్నాడు యీరన్న.

రాత్రి పదిగంటలయింది. మేడపై మంచంపై పడుకొని భర్త రాకకోసం వేచి ఉంది.

తలుపు తట్టిన చప్పుడు. వెళ్లి తలుపు తేసింది. ఎదురుగా మురళీధర్. "ఎప్పుడొచ్చారండీ" అంటు భర్తను వాటేసుకుంది. "నే వచ్చి గంటయింది భోజనాలన్నీ ముగించుకొని వచ్చాను" అంటు వాకిలి మూసి గడియ వేశాడు. 'నెలరోజులకే మిమ్ములను చూసి ఏడాది అయినట్లుంది' అని మురళీ చేస్తలకు "ఛీ పొండి' అంటూ విదిలించుకుంది సంధ్య.

రాత్రి పదకొండు గంటలైంది. గోడ గడియారం "టంగ్... ఠంగ్" మంటూ మ్రోగింది. కళ్ళు తెరచింది సంధ్య... మురళీ లేడు. మగత నిద్రలో కన్న కలకు సిగ్గుపడిపోయింది. మేడ పై నుండి దిగి వచ్చింది.

"ఆయన గారి డ్యూటీ అలాంటిదమ్మా. ఈ రోజు రావడానికి కుదిరినట్టు లేదులే... వెళ్ళి పడుకో" అన్నాడు సుందర్రావు.

"భర్త రానందుకు కోపంగా వెళ్ళి పడుకుంది. పైన ఫ్యాన్ తిరుగుతూ ఉంది. ఆలోచిస్తూ రెప్పలు వాల్చింది.

"అంత సిగ్గా అలా తిరిగి పడుకున్నావు... ఇలా తిరుగు" అంటూ మురళీధర్ ఆమెపై చేయి వేశాడు. ఠక్కున కళ్ళు తెరిచింది. శూన్యం. పైన ఫ్యాను తిరుగుతూనే ఉంది. తన మెడపై ఉండాల్సిన పైట గాలికి జారిపోయింది. భారంగా గాలి వదలి లేచింది. శరీరం వేడిగా ఉన్నట్లుంది. బయటకు వెళ్ళింది. వెన్నెల తేజోవంతంగా ఉంది. మళ్ళీ మంచంపైకి వచ్చింది. పడుకుని కళ్ళు మూసుకుంది. భర్త వస్తాడని పగలు ఊహించుకున్నవన్నీ మనస్సుకు వస్తున్నాయి. ఆమె శరీరం బరువుగా అవుతూ ఉంది. ఎలా తిరిగి పడుకున్నా నిదుర రావడం లేదు. ఆమెకు ఏదో కావాలని కోరికగా ఉంది. అటు, ఇటు దొర్లింది. అయినా ఓ పక్కగా నిదుర రావడంలేదు. కరెంటు పోయింది. చిమ్మ చీకటి. బయట వెన్నెల తేజం. ఆమెలో ఏదో ఆశ నాగులా లేచింది. బుసలు కొడుతోంది. లేచి తెల్లని వెన్నెలను చూస్తూ నిలుచుంది. కరెంటు రాలేదు. ఆమె మనస్సు ఆమెను ఎక్కడికో లాగుతున్నట్లుంది. అడుగులు కదిలాయి. తిన్నగా వరండా చేరింది. ఆమె గాలి చాలా వేడిగా వస్తూ ఉంది. వరండాలో గోనె సంచిపై గురకలు పెడుతున్న ఈరన్న... చూస్తేనే అసహ్యించుకునే ఈరన్న నవ మన్మథుడిలా ఉన్నాడు ఆమెకు. కటిక చీకటిలో వెన్నెల వెలుగు పొరలలో ఈరన్న పక్కకు చేరుకుంది. ఈరన్నను ఆమె చేతులు పెనవేసుకున్నాయి. అసహ్యించుకునే జిడ్డు ముఖంపై అమృతపు ముద్దులు కురిపిస్తోంది. వీరన్న శరీరాన్ని తనలో ఐక్యం చేసుకుంది.

"సంధ్యా... సంధ్యా లేమ్మా... లే... ఎనిమిదయింది" అన్న సరస్వతమ్మ పిలుపుతో లేచింది. పక్కలో నలిగిపోయిన దిండును చూసి సిగ్గుపడిపోయింది సంధ్య. లేచి బయలుదేరింది.

వరండాలో కూర్చుని స్వీట్స్ తింటున్నాడు ఈరన్న. సంధ్య టూత్ బ్రష్‌తో బాత్ రూమ్‌కు నడిచింది.

"ఏది ఎవరికి రుణమో చెప్పలేము. ఇది రాత్రి పాప తినాల్సినవి. మరచి నిద్రపోయింది. అవి నీకు ప్రాప్తమయ్యాయి" అంటోంది సరస్వతమ్మ వరండాలో ఈరన్నకు.

వింటున్న సంధ్య సిగ్గుపడిపోయింది. ●



"నేను రోజుకు ఎనిమిది గంటలు పని చేసి, ఎనిమిది గంటలు నిద్రపోతాను తెలుసా?"
"అయినా మీ ఆఫీసరు మెమో ఇచ్చా డెందుకు?"
"రెండు పనులు ఒకేసారి చేస్తున్నాను కాబట్టి!"
సి. ప్రతాప్ [బొంబాయి].